



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శనివారం 5 జూలై 2025 పేజీలు 12


# దొడ్డి కొమురయ్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 4) : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని, ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం చేవెళ్లలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**-చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య**

ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమ స్ఫూర్తిదాత దొడ్డి కొమురయ్య అని, ఆయన స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన యోధుడని కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమానికి స్ఫూర్తి అని తెలిపారు. మిగతా 2లో

# కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- చలో ఎల్బీస్టేడియంకు భారీగా కదలిన నాయకులు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 04): కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందని, అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మిగతా 2లో




# పెండింగ్‌లపై కలెక్టర్ మను చౌదరి సమీక్ష

**భూభారతి, రేషన్, ఎల్ఆర్ఎస్ అంశాల్లో వేగవంతమైన పరిష్కారాలు కోరుతూ అధికారులకు సూచన**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, (జూలై 4): భూభారతి, రేషన్ కార్డులు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల్లో పెండింగ్‌లను తక్షణమే పరిష్కరించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. మిగతా 3లో

# అలవాటు పడితే భవిష్యత్తు కరిగిపోతుంది

**మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు : తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్**



కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 4) : డ్రగ్స్ ప్రాణాలను గాలిలో కలిపేస్తున్న మాయ మందు అని, యువత మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు జితేందర్ అన్నారు. ఒక్కసారి అలవాటు పడితే భవిష్యత్తు కరిగిపోతుందని, డ్రగ్స్ వినాశన మార్గమని, డ్రగ్స్‌కు బానిసవ్వొద్దన్నారు. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో శుక్రవారం రూ.10 కోట్ల వ్యయంతో కొడంగల్ సర్కిల్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, దుద్యాల, బొంరాస్‌పేట్ నూతన పోలీస్‌స్టేషన్‌ల నిర్మాణానికి రాష్ట్ర పోలీసు హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఆర్.గురునాథ్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, డీఐజీ తఫ్సీర్ ఇక్బాల్, ఎస్పీ




నారాయణరెడ్డి, హౌసింగ్ ఐజీపీ రమేశ్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డితో కలిసి పోలీస్‌స్టేషన్ ఆవరణలో మిగతా 3లో

# పరిగి తాసిల్దార్ కార్యాలయ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

పరిగి. మేజర్ న్యూస్ (జులై 04) పరిగి మండల తాసిల్దార్ కార్యాలయ భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శుక్రవారం పరిగి పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్మాణ పనులను, కార్యాలయ ఆవరణ పరిస రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మిగతా 3లో



# మాడ్గుల పిహెచ్‌సిని 30 పడకల సిహెచ్‌సిగా స్థాయి పెంపు

- రూ.12.70 కోట్ల నిధులు మంజూరుచేస్తూ ఈయేడాది మార్చి 20న ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్ర ప్రభుత్వం
- రూ.7కోట్ల 50లక్షలతో చేపట్టే సిహెచ్‌సి భవన నిర్మాణానికి స్థలపరిశీలన చేసిన వైద్యారోగ్యశాఖ ఇంజనీరింగ్ అధికారులు
- ఈనెల రెండెవారంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి దామోదర రాజనర్సింహ్మాచే సిహెచ్‌సి భవన నిర్మాణానికి శంఖుస్థాపన
- మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 04): మాడ్గుల మండల కేంద్రంలో ప్రస్తుతమున్న 10 పడకల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని 12కోట్ల 70లక్షల రూపాయల నిధులతో 30 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్‌గా మారుస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ యేడాది మార్చి 20న ఉత్తర్వులు జారీ చేసిందని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. అట్టి నిధుల్లో 7కోట్ల 50లక్షల నిధులతో చేపట్టే కమ్యూనిటి హెల్త్ సెంటర్ భవన నిర్మాణ పనులకు శుక్రవారం వైద్య ఆరోగ్యశాఖ ఇంజనీరింగ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.డి అజీజ్, ఏ.ఈ దామోదర్‌రెడ్డి, కాంట్రాక్టర్ అలీమోద్దీన్‌లు తనతో పాటు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ మోహన్, కొల్కులపల్లి సబ్‌సెంటర్ వైద్యులు డాక్టర్ మోహన్, వైద్య సిబ్బంది, మార్కెట్‌కమిటి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, స్థానిక నాయకులతో స్థల పరిశీలన చేసినట్లు ఆయన వివరించారు. ఈ మేరకు బికెఆర్ మాట్లాడుతూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సహకారంతో మాడ్గుల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని 30 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్‌గా మార్చడం జరిగిందని తెలిపారు. 12కోట్ల 70లక్షల రూపాయలతో చేపట్టే కమ్యూనిటి హెల్త్ సెంటర్‌తో మాడ్గుల మండలవ్యాప్తంగా ప్రజలందరికి 24 గంటల వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని వివరించారు. ఈ కమ్యూనిటి హెల్త్ సెంటర్ భవన నిర్మాణానికి ఈనెల 7న గాని తరువాతి రోజున గాని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మాచే శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉన్నందున శుక్రవారం సంబంధితశాఖల అధికారులు స్థలపరిశీలన చేసినట్లు బికెఆర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది, కాంగ్రె స్ నాయకులు పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## కాంగ్రెస్ సభకు కార్యకర్తలతో కలిసి బయలుదేరిన దేప భాస్కర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 04):ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్న సందర్భంగా, మహేశ్వరం నియోజకవర్గం, సరూర్నగర్ డివిజన్, రామకృష్ణాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి బస్సు జెండా ఊపి, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బోయిని శంకర్ యాదవ్, పున్న గణేష్ నేత, చిలుక ఉపేందర్ రెడ్డి, బండి మధుసూదన్ రావు, సురేష్, తలాటి రమేష్ నేత, ధనరాజ్ గౌడ్, బొడ్డుపల్లి మహేందర్, యాదవ రెడ్డి, ముప్పిడి లింగస్వామి గౌడ్, పగడాల ఎల్లన్న, చిక్కుల శివప్రసాద్, గుల్షన్, జ్ఞానేశ్వర యాదవ్, శేఖర్ ముదిరాజ్, కళ్యాణ్ యాదవ్, శ్రీనివాస్, కిషోర్, శ్రీధర్ గౌడ్, విజయ్, రామకృష్ణ గౌడ్, శ్రీశైలం, శశి యాదవ్, ప్రేమ్ నాయక్, సైదులు, శ్రావణ్, శ్రీధర్, మొహమ్మద్ సలీం, సంతోష్, జగన్నాథం, శ్రీనివాస్, నాగేష్, రఫీ, మహిళా నాయకురాలు రేణుక, మాధవి, మమతా, లావణ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

## సమరభేరి సభకు తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



ఆమనగల్లు, మేజర్ న్యూస్, (జూలై0 4 ): సమరభేరి సభకు భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు, జై బావు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా, శుక్రవారం హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న సమరభేరి సభ సమ్మేళనానికి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే పాల్గొనె బహిరంగ సభకు,ఆమనగల్లు పట్టణంతోపాటు,మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో తరలి వెళ్లారు ముందుగా ఏర్పాటు చేసుకున్న ఆర్టీసీ బస్సులు, ప్రత్యేక వాహనాలలో భారీగా తరలి వెళ్లారు. సభకు తరలి వెళ్లేందుకు వివిధ గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల కేంద్రానికి చేరుకున్నారు, అనంతరం బస్సు ర్యాలీ ని టీపీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించి, ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం,జై బాపు, జై భీమ్, జై సవిధాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమర బేరి సభకు గ్రామ స్థాయి నుండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికె సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులతో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మాట్లాడటం, ఆయన సందేశాన్ని గ్రామాలలో ప్రజలకు వివరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు . సమరభేరి సభకు తరలి వెళ్లిన వారిలో శ్రీనివాస్ రెడ్డి, యాట నర్సింహ, మంగ్లీ రాములు,కేశవులు, మానయ్య, జగన్ , పోలేపల్లి శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, విజయ్ శ్రీకాంత్, పర్వతాలు, మల్లయ్య, మైసయ్య, హలీం, శ్రీను, ప్రసాద్ , ఖాదర్ , మహేష్ , శ్రీను నాయక్, రఫీ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం

**మొదటిపేజీ తరువాయి...** శుక్రవారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల సమ్మేళనానికి ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున తరలివెల్లారు. షాద్‌నగర్ నుండి సుమారుగా 6 వందల వాహనాల్లో 3 వేల మంది వరకు చలో ఎల్బీస్టేడియం సభకు తరలివెల్లారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కార్యకర్తలు, నాయకులతో కలిసి షాద్‌నగర్ పట్టణంలోని జాతీయ రహదారిపై భారీ ర్యాలీ నిర్వహిస్తూ చలో ఎల్బీస్టేడియంకు తరలివెల్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ కాంగ్రె స్ పార్టీ ద్వారానే సామాజిక న్యాయం జరుగుతుందని, దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ పధకాలు ప్రజలకు అందాలంటే గ్రామీణ స్థాయినుండి దేశ వ్యాప్తంగా పార్టీని భలోపేతం చేయవలసిన అవసరం ఉందన్నారు. దేశంలో రాజ్యాంగాన్ని రూపుమాపే విదంగా బీజేపి పార్టీ కుట్రలు పన్నుతుందని ఇందులో బాగంగానే కాంగ్రెస్ పార్టీ జైబాపు జైభీమ్ జైసంవిదాన్ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. రాజ్యాంగంపై జరుగుతున్న కుట్రలను ముక్త కంఠంతో ఖండించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో టిపిసిసి అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ సారధ్యంలో ఎల్బీస్టేడియంలో నిర్వహించే సభకు భారీ ఎత్తున తరలివెలుతున్నట్లు తెలిపారు. కేంద్రంలో బీజేపి మరోసారి అధికారంలోనికి వస్తే ఎస్సి,ఎస్టీ,బీసి రిజర్వేషన్లను తొలగించి రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చివేస్తారని అన్నారు. రిజర్వేషన్లతో పాటుగా రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే కేంద్రంలో బీజేపి ని గద్దె దించాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎల్బీస్టేడియంలో నిర్వహించే సభకు భారీ ఎత్తున తరలిరావడంపై ఆయన సంతోష వ్యక్తం చేస్తూ పలువురు నాయకులను ఆయన అభినందించారు.

## దొడ్డి కొమురయ్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి



**మొదటిపేజీ తరువాయి...** ఈకార్యక్రమంలో సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి ఆగిరెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్, మాజీ సర్పంచులు, మాజీ ఉపసర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సోసైటి డైరెక్టర్లు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కురుమ సంఘం నాయకులు, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద విగ్రహానికి నివాళి....

స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా చేవెళ్ల పట్టణంలోని స్వామి వివేకానంద విగ్రహానికి ఎమ్మెల్యే కాలె యాదయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..... స్వామి వివేకానంద జీవించింది 39ఏళ్లైన తన రచనలు, ప్రసంగాల ద్వారా వెయ్యేళ్ల పాటు చెరగని ముద్ర వేశారన్నారు. రామకృష్ణ మిషన్ అనే సంస్థను ప్రారంభించి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని, తాను కలలుగన్న నవీన భారతం రూపొందాలంటే ఇనుప కండరాలు, ఉక్కు నరాలు వజ్రతుల్యమైన మేథస్సు కలిగిన యువతీ,యువకులు ఒక వంద మంది లభిస్తే చాలునని యువతకు పిలుపునిచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి ఆగిరెడ్డి, మర్పల్లి కృష్ణారెడ్డి, చేవెళ్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ బ్యాగరి రాములు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జూకన్నగారి లక్ష్మారెడ్డి, మాజీ ఉపసర్పంచ్‌లు గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, సోసైటి డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, నాయకులు గుత్తి మల్లేష్, సునిగంటి సాయికుమార్, గాంధీ, మాణిక్యం తదితరులు ఉన్నారు.

## జూలై 6న ఉచిత రాబీస్ వ్యాధి నివారణ టీకా కార్యక్రమం

ఆమనగల్లు, మేజర్ న్యూస్ జులై 04) : ప్రతి సంవత్సరం జూలై 6న ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా ఉచితంగా రాబిస్ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని ఆమనగల్లు పశువైద్యాధికారి చింతోజు అగ్నివేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనోటిక్ వ్యాధుల ప్రమాదం పట్ల ప్రజల్లో అవగాహన పెంచడం. జూనోసిస్ అనగా జంతువుల నుండి మానవులకు మరియు మానవుల నుండి జంతువులకు వ్యాప్తిచెందే అంటువ్యాధులు. వీటిని వైరస్‌లు, బ్యాక్టీరియా లేదా పరాన్నజీవులు కలిగించవచ్చు. ఈ వ్యాధులు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా, వాహక జీవుల ద్వారా, లేదా ఆహార పదార్థాల ద్వారా మనుషులకు వ్యాపించవచ్చు అని ఆయన సూచించారు,ప్రధాన జూనోటిక్ వ్యాధుల్లో రాబీస్, ఆంత్రాక్స్, బర్డ్ ఫ్లూ, స్వైన్ ఫ్లూ, బ్రూసలోసిస్ వ్యాధుల ఉన్నాయి. పాడి రైతులు, గొర్రెల కాపరులు, పెంపుడు జంతువులను దగ్గరగా చూసుకునే వారు, ఈ వ్యాధులకు అధికంగా గురయ్యే ప్రమాదం ఉంటుందని తెలిపారు. రాబీస్ వ్యాధి నివారణకు ముందుజాగ్రత్తలు రాబీస్ అనేది రోగగ్రస్త కుక్కలు కాటేయడం వల్ల వ్యాపించే తీవ్రమైన వ్యాధి. ఇది మనుషులకే కాకుండా ఇతర జంతువులకు కూడా ప్రాణాపాయంగా మారవచ్చు. ఈ వ్యాధిని నివారించేందుకు, కుక్కలకు ప్రతి సంవత్సరం తప్పనిసరిగా రాబీస్ వ్యాధి నివారణ టీకాలు వేయించాలని ఆయన సూచించారు. ప్రపంచ జూనోసిస్ డే ను పురస్కరించుకొని, ఆమనగల్లు ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో ఈ నెల 06.07.2025 ఉదయం 9:00 నుంచి 12:00 గంటల వరకు కుక్కలకు ఉచితంగా రాబీస్ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని పశువైద్యాధికారి అగ్నివేస్ తెలిపారు.

# పెండింగ్‌లపై కలెక్టర్ మను చౌదరి సమీక్ష

మొదటిపేజీ తరువాయి... శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, డి.విజయేందర్ రెడ్డిలతో కలిసి పాల్గొన్న కలెక్టర్, మండలాల వారీగా పెండింగ్ అంశాలను సమీక్షించి కీలక సూచనలు చేశారు.

**భూభారతిపై దృష్టి:** భూభారతిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల విషయమై తహసీల్దార్లను ప్రశ్నించారు. తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా నివేదికల రూపంలో పంపించాలని ఆదేశించారు. భూ వివాదాలకు సంబంధించిన కోర్టు కేసులు, లిటిగేషన్‌లో ఉన్న ప్రభుత్వ భూముల ఫిజికల్ పొజిషన్‌ను పరిశీలించి తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వ భూములు అక్రమ కబ్జాకు గురికాకుండా తహసీల్దార్లు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.

**రేషన్ కార్డుల పరిశీలన:**
పెండింగ్‌లో ఉన్న రేషన్ కార్డుల దరఖాస్తులను మండలాల వారీగా పరిశీలించి, అర్హులైన వారికి వెంటనే మంజూరు చేయాలన్నారు. ప్రజావాణిలో వచ్చిన అనేక దరఖాస్తులు ఇంకా పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో, వాటినీ ప్రాధాన్యక్రమంలో పరిష్కరించాలని సూచించారు.

**ఎల్ఆర్ఎస్ ప్రాసెసింగ్‌పై ఆదేశాలు:**
ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు తక్షణమే ప్రొసీడింగ్స్ జారీ చేయాలని, అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలనలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. సమస్యాత్మకంగా ఉన్న దరఖాస్తుల పూర్తి వివరాలను తక్షణమే అందించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో డీఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, ఆర్డీఓలు ఉపేందర్ రెడ్డి, శ్యాంప్రకాష్, జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.



జిల్లాలో పెండింగ్ అంశాలపై సమీక్షలో కలెక్టర్ సూచనలు

# అలవాటు పడితే భవిష్యత్తు కరిగిపోతుంది

మొదటిపేజీ తరువాయి... శంకుస్థాపనతో భూమి పూజ నిర్వహించారు. రూ.2 కోట్ల 96 లక్షలతో కొడంగల్ పోలీస్‌స్టేషన్, రూ.84 లక్షల 50 వేలతో సర్కిల్ పోలీస్‌స్టేషన్, రూ.3 కోట్లతో దుద్యాల పోలీస్‌స్టేషన్, రూ.2 కోట్ల 96 లక్షలతో బొంరాస్‌పేట్ నూతన పోలీస్‌స్టేషన్ నిర్మాణా పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం డీజీపీ జితేందర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ఆధునాతన సౌకర్యాలతో పోలీస్‌స్టేషన్ భవనాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. కొడంగల్ నియోజకవర్గ పరిధిలో రూ.10 కోట్ల వ్యయంతో నిర్మాణాలు చేపట్టే పోలీస్‌స్టేషన్‌లకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. పనులను వేగవం తంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మాదక ద్రవ్యాల కట్టడికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి మాదక ద్రవ్యాల తరలింపుపై ప్రత్యేక నిఘాతో దోషులను గుర్తించడంతో పాటు చట్టరీత్యా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. యువత చెడు వ్యసనాలకు బానిస కావడంతో కుటుంబాలు విచ్ఛిన్నం అవుతున్నాయని, ప్రతీ ఒక్కరూ మాదక ద్రవ్యాల వినియోగంతో కలిగే అనర్థాలను తెలుసుకొని జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. అంతకు ముందు డీజీపీ జితేందర్‌కు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ఎస్పీ నారాయణరెడ్డి తదితరులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సైలు జీవి. సత్యనారాయణ, రవిగౌడ్, భరత్‌రెడ్డి, యాదగిరి, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# రెసిడెన్షియల్ భవనంలో 'శ్రీ చైతన్య స్కూల్'...!

- అనుమతులేమో నివాస గృహాలు, వాడకం మాత్రం ఇన్‌స్టిట్యూషన్ విధానం
- మున్సిపల్ ఆధాయానికి గండీ కొడుతున్న వైనం
- మౌనం వహిస్తున్న వికారాబాద్ మున్సిపల్ అధికారులు

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 04):** వికారాబాద్ మున్సిపల్ పరిధిలో భవన నిర్మాణాలలో అక్రమాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. నివాస గృహాలుగా అనుమతులు తీసుకొని అందులో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా పట్టణం లో అనేక భవనాలు రెసిడెన్షియల్‌గా అనుమతులు తీసుకొని ఆ భవనంలో పాఠశాలలు, ఆసుపత్రులు, వ్యాపారాలు చేస్తున్నారు. నివాసం గృహాలుగా అను మతులు తీసుకుంటే భవన అనుమతికి ప్రభుత్వం విధించే ఫీజ్ తక్కువ వస్తుందనే భావనతో కొందరు నిర్వహకులు వ్యాపార కార్యాకలాపాలకు, ఆసుపత్రు లకు, పాఠశాలల నిర్వహణకు కూడా రెసిడెన్షియల్ అనుమతులే తీసుకుంటున్నారు. తాజాగా వికారాబా ద్ పట్టణంలోని యెన్నేపల్లి రెవెన్యూ పరిధి సర్వే నెం: 67లో ఒక స్టిల్ట్ ఫ్లోర్‌తో పాటు 4 అంతస్తులతో రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్‌గా అనుమతులు పొందారు. వారు తీసుకున్న అనుమతులు ప్రకారం ఆ భవనంలో ప్రజలు నివాసం ఉండాల్సి ఉంటుంది. కాని అందులో ప్రముఖ ప్రైవేట్ విద్యాసంస్థ శ్రీ చైతన్య స్కూల్ కొనసాగడం గమనార్హం. వారు అనుమతులు తీసుకున్న ప్లాన్ ప్రకారం బెడ్ రూమ్, కిచన్, హాల్ ఉన్నాయి. కాని ప్రస్తుతం అందులో కనసాగేవి బెడ్ రూమ్ బదులు పాఠశాల ఆఫీస్ రూమ్, హాల్ బదులు క్లాస్‌రూమ్‌లుగా వివిధ రకాలు నిర్మాణాలు కొనసాగించి భవన నిర్మాణ నిబంధనల ను తుంగలో తొక్కారు. అయితే టిఎస్/036886 /2023 నెంబర్‌తో మున్సిపల్ అనుమతి పొందిన ఈ భవనం టిఎస్ బి పాస్ చట్టం ప్రకారం... ఇది కేవలం నివాసం ఉండటానికి మాత్రమే ఉపయోగించాల్సి ఉంటుంది. ఒకవేల నివాస భవనాన్ని పాఠశాలల వాడకానికి మారుస్తే చేన్జ్ ఆఫ్ ల్యాండ్, ఒక్యూఫెన్సి సర్టిఫికేట్‌తో తీసుకోవడంతో పాటు విద్యాశాఖ నిబంధనలను పాటించాల్సి ఉంటుంది. కాని ఇవేవి పాటించకుండా శ్రీచైతన్య స్కూల్ నిర్వహణ కొనసాగ డం ఆశ్చర్యకరమని పలువురు తెలుపుతున్నారు. అయితే శ్రీచైతన్య పాఠశాల నిర్వహణపై వైస్ ప్రిన్సిపల్ రాజేష్‌ను వివరణ కోరగా భవనాన్ని పాఠశాల పర్పస్‌తోకే నిర్మించామని భవన నిర్మాణ అనుమతులకు సంబందించి తమకేమి తెలియదని సమాదానం ఇచ్చారు.

**మున్సిపల్ ఆదాయానికి గంఢి...**

పట్టణంలో పలువురు అక్రమార్కుల తీరు పట్ల మున్సిపల్ ఆదాయానికి గంఢి పడుతుం దని పలువురు ఆరోపిస్తున్నారు. భవన నిర్మాణ నిబం ధనల ప్రకారం... నివాస గృహాలకు రెసిడెన్షియల్ అనుమతి, వ్యాపారాలకు కమర్శియల్ అనుమతి, విద్యాసంస్థలకు ఇన్‌స్టిట్యూషన్స్ అనుమతులు పొందవాల్సి ఉంటుంది. అయితే ఇందులో అనుమ తులను బట్టి నిర్మాణ ధారులు ప్రభుత్వానికి ఫీజ్ చెల్లించాల్సి ఉంటుంది. ఇందులో రెసిడెన్షియల్ భవన నిర్మానాలకు కొంత తక్కువ ఫీజ్ చెల్లింపు పరిమితి ఉండడంతో అదే అదునుగా భావించి కొంద రు నిర్మాణ ధారులు ఫీజ్ తక్కువ వచ్చే రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని అందులో పాఠశాలలు, ఆసు పత్రుల, వ్యాపారాలు కొనసాగిస్తు న్నారు. వికారాబా ద్‌లో కొందరు భవన నిర్మాణాల పట్ల నిబంధనలను పాటించకపోవడంతో మున్సిపల్ ఆదాయానికి గంఢి పడుతుందని పలువురు తెలుపుతున్నారు.




రెసిడెన్షియల్ భవనంలో కొనసాగుతున్న శ్రీచైతన్య పాఠశాల




అనుమతులు పొందిన ప్లాన్‌లో చూయించిన బెడ్ రూమ్, హాల్, కిచెన్, బాత్రూమ్...

# పరిగి తాసిల్దార్ కార్యాలయ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



తహశీల్దార్‌తో నిర్మాణ పనుల గురించి వివరాలు అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్.

మొదటిపేజీ తరువాయి... కార్యాలయం నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని అదేవిధం గా కార్యాలయ ఆవరణలో సుందరీక రణకు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆకస్మిక తనిఖీలో మండల తహసిల్దార్ ఆనంద్ కుమార్ ఉన్నారు.

# ఇళ్లు కోల్పోతున్న వారికి ఇళ్ల స్థలాల కేటాయింపుకు చర్యలు

## జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్

**.కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 4):** కొడంగల్ శ్రీ మహా లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా ఇళ్లు కోల్పోతున్న వారికి ఇళ్ల స్థలాల కేటాయింపుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ సూచించారు. అధికారులతో కలిసి ఆలయ పరిసరాల్లో ఇళ్లు కోల్పోతున్న వారికి కేటాయించే ఇళ్ల స్థలాన్ని శుక్రవారం పరిశీలించారు. ఇళ్లు కోల్పోతున్న వారికి అన్నీ సౌకర్యాలతో కూడిన ఇళ్ల స్థలాలను కేటాయించడం జరుగుతు ందని తెలిపారు. ఇళ్ల స్థలాల కోసం కేటాయించిన స్థలాన్ని చదును చేసి రోడ్లను ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టర్ వెంబడి తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్ ఉన్నారు.

# రోశయ్య సేవలు మరువలేనివి: బెలిదె రమేష్ గుప్తా

## కీసరలో ఘనంగా రోశయ్య జయంతి వేడుకలు..



రోశయ్య జయంతి వేడుకలో.. రమేష్ గుప్తా నివాళులు

**కీసర,మేజర్ న్యూస్ (జూలై 4):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతిని పురస్కరించుకుని కీసరలో ఆర్యవైశ్య మహాసభ మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు బెలిదె రమేష్ గుప్త పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బచ్చు నాగేష్ గుప్త, జిల్లా మెంబర్‌షిప్ కమిటీ సభ్యులు పేరిమల అనిల్ బాబు, దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్ప రామారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొల కృష్ణ యాదవ్, గుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యులు నల్ల మధుసూదన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు జూపల్లి రవి, నాయకులు దయానంద్ గౌడ్, బచ్చు సత్యనారాయణ, మండల మహిళా ఉపాధ్యక్షురాలు కర్రె బాలమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రోశయ్య నిర్భాగ్యంగా, సర్వపక్షీయుల మన్ననలు పొందిన నాయకుడిగా నిలిచారని, ఆయన జీవితం కొత్త తరం ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలవాలన్నారు.

## వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామ కార్యదర్శులు ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి

### ఎంపీడీవో వెంకయ్య గౌడ్





శంకరపల్లి మేజర్ న్యూస్ (జూలై 4) రాబోయే వర్షాకాలంలో గ్రామాలలో సీజనల్ వ్యాధులు రాకుండా గ్రామ కార్యదర్శులు పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని శంకర్పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం రోజున మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రభుత్వా నిబంధన ప్రకారం ఇల్లు నిర్మించుకునేలా చూసుకోవాలని ఆయన అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన విషయాలపై అధికారులతో చర్చించారు. గ్రామాలలో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సురేష్ బాబు, మండల పంచాయతీ అధికారి గిరిరాజ్, ఎంఈఓ అక్బర్, ఏపీవో నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద సమయంలో ప్రాణనష్టం జరగకుండా చూడాలి

### వ్యాపార సముదాయాలకు అన్ని అనుమతులు తప్పనిసరి : పట్టణ సిఐ విజయ్‌కుమార్



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 04): నిత్యం జనాల తాకిడి ఉన్న ప్రదేశాలలో ఏవైనా ప్రమాదాలు జరిగినపుడు ప్రాణనష్టం జరగకుండా నిర్వాహకులు ముందస్తుగా చర్యలు తీసుకోవాలని పట్టణ సిఐ విజయ్‌కుమార్ సూచించారు. ఇటీవల జరిగిన అగ్నిప్రమాదాల్లో ప్రాణనష్టాలు అధికంగా నమోదవడంతో సైబరాబాద్ పోలీస్ కమీషనర్ ఆదే శాల మేరకు షాద్‌నగర్ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో బార్‌అండ్ రెస్టారెంట్‌లు, హోటళ్లు, లాడ్జిలు, ఫంక్షన్‌హాల్‌ల నిర్వాహకులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ విజయ్‌కుమార్ మాట్లాడుతూ వ్యాపార సముదాయాలు కలిగిన ప్రతి ఒక్కరు స్థానిక మున్సిపల్ కార్యాలయం నుండి ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. అదేవిదంగా ఖచ్చితంగా అగ్నిమాపకశాఖ అధికారుల నుండి, సానిటరీ అధికారులనుండి నో అబ్జక్షన్ సర్టిఫికెట్ పొందిఉండాలన్నారు. ఇలాంటి అనుమతులతో పాటు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సదరు వ్యాపారానికి సంబందించిన వివరాలు తెలియజేస్తూ అనుమతి పొందాలన్నారు. కొత్తగా వ్యాపార సముదాయాలను ప్రారంబించే వారుకాని, ప్రస్తుతం కొనసాగుతున్న వ్యాపార యజమానులు తప్పనిసరిగా ఈ నిభందనలు పాటించితీరాలని సూచించారు. అనుకోకుండా ఎదైనా అగ్నిప్రమాదాలు జరిగినపుడు ప్రాణనష్టం జరగకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యాసంస్థలను నిర్వహించేవారు సహితం ప్రమాదాల నివారణకు ఇలాంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు సుశీల, శరత్, రామచంద్రయ్య, ప్రణయ్, రాజేశ్వర్, శ్రీకాంత్, మున్సిపల్, అగ్నిమాపక శాఖ అధికారులు, పట్టణంలోని పలు వ్యాపారసంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంలో స్వచ్ఛంద సంస్థల కృషి అభినందనీయం

### కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్





గండిపేట్, మేజర్ న్యూస్ ( జూలై 04) ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధంగూడా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడానికి. యు ఎస్ టి గ్లోబల్ సంస్థ ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా హరీష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో తాను పనిచేసిన యు ఎస్ టి గ్లోబల్ సంస్థ ను గంధం గూడ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను కల్పించడానికి తీసుకోవచ్చానని వెల్లడించారు. ముఖ్యంగా గంధంగూడా పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత కారణంగా పేద విద్యార్థులకు విద్య దూరం కాకూడదు అనే ఉద్దేశంతో ఒక ఉపాధ్యాయురాలని వాలంటీర్ గా లర్నింగ్ లైట్స్ ఇనిషియేటివ్ ఎన్జీవో వారి సహకారంతో నియమించడం జరిగింది అన్నారు. ఎంఈఓ విజయ్ కుమార్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగింది అన్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ లో భాగంగా విద్యార్థులకు స్కూలు బ్యాగులు, పిల్లలకు పాఠ్య పుస్తకాలు భద్రపరుచుకోవడానికి అల్మారాలు, తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్ ,ఇంటర్నెట్ సదుపాయం, స్మార్ట్ లర్నింగ్ కొరకు ..స్మార్ట్ టీవీలు ,ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ కోసం ఇంటర్నెట్ తో పాటు పలు ప్రోగ్రాములను అందించే యాప్లను అందిస్తామని తెలిపారు .పిల్లలు మధ్యన భోజనం కోసం పడుతున్న అవస్థలను చూసి డైనింగ్ హాల్ , మరియు వాల్ పెయింటింగ్స్, స్కూల్ బిల్డింగ్ పెయింటింగ్ మరియు ఇతర మౌలిక కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో , పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు యశోద ,మాజీ కార్పొరేటర్ ప్రతినిధి , ఐదో వార్డు కంటెస్టెంట్ కార్పొరేటర్ రామ్ ప్రసాద్ రావు ,యు ఎస్ టి గ్లోబల్ కంపెనీ సి ఎస్ ఆర్ టీం ,లర్నింగ్ లైట్స్ ఎన్జీవో ప్రతినిధులు ,పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగాదొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి...

మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 4)ః తెలంగాణలో హక్కుల సాధనకు వేగు చుక్క అయినటువంటి దొడ్డి కోమురయ్య 79వ వ ర్ధంతిని పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని బీరప్ప మల్లన్న దేవాలయం ప్రాంగణంలో బీరప్ప సదనం ముందు కురుమ సంఘం ఆద్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా కురుమ సంఘం చైర్మన్ బి. జైహింద్‌రావు, కురుమ సంఘం అధ్యక్షులు సి. బీరప్ప పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఈ. వెంకటేశ్వర రావు, కోశాధికారి గణేష్, కమిటి సభ్యులు ఈ. యాదయ్య, బి. శ్రీరాములు, బి. ముత్యాలు, డి. బాబు, డి. కృష్ణ, డి. ఆంజనేయులు, బి. శంకర్, డి. లక్ష్మణ్, జి. మల్లేష్, డి. శివకుమార్, వి. శివకృష్ణ, డి. కృష్ణ, బి. శ్రవణ్, డి. మహేందర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సమ్మేళనానికి తరలిన కేశంపేట శ్రేణులు






కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 04): హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ శుక్రవారం నిర్వహించిన గ్రామ కమిటి అధ్యక్షుల సమావేశానికి కేశంపేట మండల నాయకులు, గ్రామ కమిటిల అధ్యక్షులు తరలివెళ్లారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహానాల్లో ముఖ్య నాయకులు, గ్రామాల అధ్యక్షులు అధికసంఖ్యలో తరలివెళ్లారు. హైదరాబాద్ తరలిన వారిలో మండల పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగదీశ్వర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్, మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు భాస్కర్‌గౌడ్, కరుణాకర్, నాయకులు శ్రావణ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ఆనంద్‌కుమార్, చేవెళ్ల నర్సింలు, సురేష్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, పర్వతాలు, రాములు, సురేష్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధపోరాట తొలి అమరుడు కొమరయ్య

### కురమ సంఘం అధ్యక్షుడు పొల్కం బాలయ్య



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై 4): భూమి కోసం భుక్తి కోసం తెలంగాణ విముక్తి కోసం నాటి నిజాం కాలంలో దేశ్‌ముఖ్‌ల దౌర్జన్యాలను ఎదురొడ్డి తొలి మరణం పొందొన తెలంగాణ వీరుడు దొడ్డ కొమరయ్య అని కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రంలో దొడ్డి కొమరయ్య 77వ వర్ధంతి సందర్భంగా కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసిఘనంగా నివాళ్ళుర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలపై అధిక పన్నులు బలవంతంగా వసూలు చేస్తూ ప్రజల్ని వెట్టి చాకిరి చేయిస్తూ రాక్షస పాలన చేస్తుంటే అన్యాయాన్ని సహించక నాటి రాజ్యంపై ఎదురు తిరిగి ప్రజలను చైతన్యం చేస్తున్న సందర్భంగా పోలిసుల కాల్పులలోవీర మరణం పొందారని తెలిపారు. ఆయన పోరాటాన్ని తెలంగాణ సమాజం ,యావత్ దేశ ప్రజలు మరచిపోరని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతర్ల అంబయ్య యాదవ్, కర్రోళ్ల చంద్రయ్య ముదిరాజ్, రాజు నాయక్,కర్నాటి మనోహర్, కురుమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజిఎంసిలోని సమస్యలను సత్వరమే పరిష్కరించాలి : మాజీ మేయర్ మహేందర్ గౌడ్



గండిపేట్, మేజర్ న్యూస్ ( జులై 04)బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలనిఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆదేశాలతో బిజిఎంసి కమిషనర్ శరత్ చంద్ర కోరిన మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని సమస్యలపై శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయంలో చర్చించడం జరిగింది అన్నారు.వీలైనంత త్వరలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో ప్రతి సమస్యను పరిష్కరిస్తాము అని వెల్లడించారు. ప్రజలు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

## విద్యార్థులు కృషి పట్టుదలతో
# ఉన్నత శిఖరాలు అధిరోహించాలి...

▸▸ పాఠశాలలో అవసరమైన వసతులందిస్తాం: కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరీ ▸▸ కిష్టాపూర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల తనిఖీ చేసిన కలెక్టర్ మను చౌదరి


పాఠశాలలో వసతుల గూర్చి వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 4):** విద్యార్థులు కృషి, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, వారికి అవసరమైన వసతులన్నీ అంది స్తామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తెలిపారు. శుక్రవారం మేడ్చల్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల అండ్ జూనియర్ కాలేజీని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన కలెక్టర్... "మీరు కష్టపడితే మేము వసతులన్నీ కల్పిస్తాం. మంచి మార్కులతో ఉత్తీర్ణులై ఉన్నత విద్యను అభ్యసిం చండి" అంటూ ప్రోత్సహించారు. విద్యార్థులు కోరిన మేరకు డ్రైనేజీ, అదనపు టాయిలెట్లు, సైన్స్ ల్యాబ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.


విద్యార్థులతో ముచ్చటిస్తున్న కలెక్టర్ మను చౌదరీ

విద్యార్థులకు అందుతున్న భోజనం నాణ్యత, మెనూ ప్రకారం వంటల ఏర్పాటుపై పరిశీలన జరిపారు. భోజనశాలలో టేబుళ్లు, కుర్చీలు విద్యార్థులకు సరిపడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వంట సామాగ్రి నాణ్యతను పరిశీలించి, ఎక్స్‌పైరీ తేదీ నమోదుకు ప్రత్యేక రిజిస్టర్ నిర్వహించాలని సూచించారు.

రెండో అంతస్తులో నిర్మాణంలో ఉన్న హాలును పరిశీలించిన కలెక్టర్... స్కూల్‌లో మేజర్, మైనర్ రిపేర్లకు నిధుల అంచనా ప్రతిపాదనలు పంపాలని ప్రిన్సిపల్ లలిత, జోనల్ ఆఫీసర్ రజితకు సూచించారు. కొత్త డ్రైనేజీ పైప్‌లైన్, టాయిలెట్ల మరమ్మతులు, ఫ్లోరింగ్, దోమల నివారణకు మెష్ ఏర్పాటు వంటి పనులకు సంబంధించి వివరాలు సమర్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపులతో భార్య మృతికి కారణమైన
# భర్తకు 10 ఏళ్ల జైలు శిక్ష, రూ.5 వేల జరిమానా

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 04):** వరకట్న వేధింపులతో భార్య ఆత్మహత్యకు కారణమైన భర్తకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష తోపాటు 5 వేల రూపాయల జరిమానా, జరిమానా చెల్లించని పక్షంలో మరో ఆరు నెలలు అదనంగా కఠిన కారాగార శిక్ష విధిస్తూ వికారా బాద్ జిల్లా జడ్జి డాక్టర్ ఎస్. శ్రీనివాస్రెడ్డి శుక్రవారం తీర్పు ఇచ్చారు. జిల్లా ఎస్పి నారాయణరెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా తాండూర్ పాత తాండూర్కు చెందిన చాకలి చంద్ర మ్మ తన రెండవ కూమార్తె అనూషకు దౌల్తాబాద్ మండలం లోని చంద్రకళ్ గ్రామానికి చెందిన చాకలి అరుణ్ తో 2018వ సంవత్సరంలో వివాహం చేసింది. పెండ్లి సమయంలో కట్నం కింట 2.5 తులాల బంగారం, 81 వేల రూపాయల నగదు ఇచ్చింది. వివాహం జరిగిన తరువాత అనూష, అరుణ్ దంపతులు బతుకుదెరువు కోసం పాత తాండూర్లో వచ్చి నివాసముంటున్నారు. వివాహం తరువాత కొన్ని రోజులు వీరి కాపురం సజావుగా సాగింది. తదనంతరం అదనపు కట్నం తీసుకురావా ల్సిందిగా భార్య అనూషను భర్త అరుణ్ తీసుకురావా ల్సిందిగా వేధించసాగాడు. అదేవిధంగా భార్యపై అనుమానం పెంచుకుని మానసికంగా వేధించసా గాడు. భర్త వేధింపులు భరించలేక ఇంట్లో ఎవరు సమయంతో 2018వ సంవత్సరం అగస్టు మూడో తేదీన దూలానికి ఉరి వేసుకుని అనూష ఆత్మహత్య చేసుకు ంది. అప్పటి తాండూర్ టౌన్ సిఐ ప్రతాపలింగం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి, దర్యాప్తు పూర్తి అయ్యాక కోర్టులో ఛార్జ్షీట్ సమర్పించారు. వాదోపవాదాలు విన్న జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ %డ% సెషన్స్ జడ్జి డాక్టర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి నిందితుడు చాకలి అరుణ్‌ను దోషిగా నిర్ధారించి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష తోపాటు 5 వేల రూపాయల జరిమానా, జరిమానా చెల్లించని పక్షం లో మరో ఆరు నెలలు అదనంగా కఠిన కారాగార శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసు దర్యాప్తు, ప్రాసిక్యూషన్‌లో అద్భుతంగా పని చేసిన అధికా రులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పిపి) పి. సుధాకర్ రెడ్డి, మొదటి దర్యాప్తు అధికారి (ఐఒ): అప్పటి తాండూర్ టౌన్ సిఐ ప్రతాపలింగం, రెండవ దర్యాప్తు అధికా రి అప్పటి తాండూర్ డిఎస్పి రామచంద్రుడు, ప్రస్తు త డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి, ప్రస్తుత తాండూర్ టౌన్ సిఐ సంతోష్కుమార్, సిడిఒ మహమ్మద్ తౌఫీ క్, లైసన్ ఆఫీసర్ ఎస్ఐ వీరన్న లను జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.



## జాతీయ రక్షణ నిధికి మూడు లక్షల విరాళాలు
# ఇచ్చిన ఆర్. బి. ఓ. ఎల్. ప్యాక్టరీ యాజమాన్యం...

◆ సేవ కార్యక్రమాల్లో దూసుకు పోతున్న యాజమాన్యం ◆ అంచ లంచెలుగా ప్యాక్టరిని అభివృద్ధి లోకి తెస్తున్న సీఈఓ శ్రీనివాస్ రెడ్డి

తాండూరు, మేజర్ న్యూస్(జూలై 04): వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గం, యాలాల మండల పరిధిలోని జక్కెపల్లి గ్రామం దగ్గర గల రాడి కల్ బయో ఆర్గానిక్ లిమిటెట్ (ఆర్ బి ఓ ఎల్ )ప్యాక్టరీ దిన దినం అభివృద్ధి బాటలో దూసుకు పోతు, సేవ కార్యక్రమాలల్లో కూడా ముందుకు సాగుతుంది. లోకల్ గా నిర్వహించే సేవ కార్యక్రమాల లతో పాటు. ఇప్పుడు జాతీయ రక్షణ నిధి కి కూడా విరాళాలు ఇస్తుంది. ఇందులో భాగంగానే తాజాగా జాతీయ రక్షణ నిధి కి మూడు లక్షల రూపాయలు పంపారు. రక్షణ నిధి కి పంపిన మూడు లక్షల రూపాయల చెక్ నిధులు జమ ఐనట్లు ప్రధాన మంత్రి కార్యాలయం నుండి సమాచారం పంపారు. కొన్ని నెలల క్రితం కూడా జరిగిన ఆపరేషన్ సిందూర్‌కు మొదటకుగా రెండు లక్షలు పంపి ఇప్పుడు రెండవ సరి మూడు లక్షల రూపాయలు పంపారు. సేవ కార్యక్రమలకు మరు పెరుగా ముందుకు సాగుతున్న ఆర్ బిఓఎల్ ప్యాక్టరీ సీఈఓ బియ్యని శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక శ్రద్ద తో ఈ నిధులను పంపారు శ్రీనివాస్ రెడ్డి కి తోడుగా ఆ ప్యాక్టరీ ఎండీ మరియు శ్రీనివాస్ రెడ్డి సతీమణి ఐన శ్రీమతి సరళ శ్రీనివాస్ రెడ్డి సేవ కార్యక్రమాలకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. దేశానికీ ఎంతో అవసరం పడే జాతీయ రక్షణ నిధి కి ఆర్ బి ఓ ఎల్ ప్యాక్టరీ యాజమాన్యం విరాళాలు ఇవ్వడం అభినందనీయం అని పలువురు కొనియాడారు.



## ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి

- మందిపల్ ఏఈఓ విశ్వనాథ్



**చౌడాపూర్,మేజర్ న్యూస్ (జూలై 04):** చౌడాపూర్ మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో రైతు ఫార్మార్ రిజిస్ట్రీ గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను శుక్రవారం రోజు వ్యవసాయ విస్తరణ అధికారి విశ్వనాథ్ ప్రారంభించడం జరిగింది. ప్రతి రైతు డిసెంబర్ 31,2024 వరకు భూ పట్టాదార్ పాస్ పుస్తకం వచ్చిన రైతులందరూ ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకుని,రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యజమాన్య వివరాలను ఆధార్ కార్డు సంఖ్యకి అనుసంధానం చేస్తూ రైతుకు ఐడి ని కేటాయించి కేంద్ర ప్రభుత్వ పథకాలకు అనుసంధానం చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా పిఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడుదల లబ్ది పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని తప్పకుండా ప్రతి రైతు చేయించుకోవాలని సూచించారు. ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవడానికి భూ పట్టాదార్ పాసుబుక్,ఆధార్ కార్డు,ఆధార్ కార్డుకి అనుసంధానం ఉన్న మొబైల్ తీసుకొని రాగలరని రైతులకు సూచించారు.

## ఎల్బీ స్టేడియానికి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు...



**పరిగి. మేజర్ న్యూస్ (జులై 04)** పరిగి పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఎల్బి స్టేడియంలో నిర్వహించిన జైభీం, జైబాపు, జైసంవిధాన్ కార్యక్రమానికి శుక్రవారం మధ్యాహ్నం బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి కృష్ణ మాట్లాడుతూ.....కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి అందుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో పేద ప్రజలు సంఘంతో ఉన్నారని ప్రజల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం ముందుంటున్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్లు కుడుముల యాదయ్య, గణేమోని శ్రీనివాస్, మాజీ దోమ మండల అధ్యక్షుడు రాములు నాయక్, మాజీ సర్పంచ్ వెంకట్, పరిగి నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్రగడ్డ పల్లి జగన్, యూత్ కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ రెడ్డి, సాయి రామ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాను తప్పులు లేకుండా
# తయారుచేసి సిద్ధం చేయాలి...

తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ వెల్లడి



**తాండూరు మేజర్ న్యూస్(జూలై 04):** ఓటరు జాబితాను తప్పులు లేకుండా సిద్ధం చేయాలి అని తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ పేర్కొన్నారు. అన్నీ శాఖల అధికారులు సమ న్వయంతో ఉండాలి అని, ఎవరు అశ్రద్ధ చేయవద్దు అని ఆయన అన్నారు. తాండూరు టౌన్‌లోని ప్రభుత్వనెంబర్ వన్ పాఠశాలలో బూత్ లెవల్ అధికారులకు ఓటరు నమోదుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ..... అధికారులు, ట్రేనర్లు, సూపర్ వైజర్లు. బిఎల్ఏలు ఇంటింటికి తిరిగి 18ఏళ్లు నిండిన వారిని గుర్తించాలి అని అన్నారు. ఓటరు నమోదు లో మార్పులు, చేర్పులు, చని పోహిన వారి వివరాలు సేకరించి తొలగించాలి అని అన్నారు. ఎలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ తారసింగ్,డిప్యూటీ తహసీల్దార్ లలిత. తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులు స్వామి వివేకానంద 123 వవర్ధంతి వేడుకలు

## స్వామి వివేకానంద విగ్రహానికి ఘన నివాళులర్పించిన బి.ఆర ఎస మీర్ పేట్ శ్రేణులు




బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 04): జిల్లెల్ గూడ మాజీ ఎంపీటీసీ ఏనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్ నేతృత్వంలో మహనీయులు స్వామి వివేకనంద 123వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్, జిల్లెలగూడ మాజీ ఎంపీటీసీ ఎనుగుల అనిత అనిల్ కుమార్ యాదవ్ ల ఆధ్వర్యంలో మహనీయుడు స్వామి వివేకానంద 123వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ లోని వివేకానంద చౌరస్తా వద్ద స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి , గౌరవ అతిథితులుగా రాష్ట్ర బంజారా సంఘం నాయకులు దీప్ లాల్ చౌహాన్, మాజీ కార్పొరేటర్లు సిద్దాల లార్డ్స్ బీరప్ప , సిద్దాల లావణ్య బీరప్ప , బొక్క రాజెందర్ రెడ్డి , దోమల పల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్, మాదారి సురేఖ రమేష్, గడ్డమీది రేఖ లక్ష్మన్ ముదిరాజ్, మాజీ కోప్షన్ సభ్యులు పల్లే జంగయ్య గౌడ్, మాజీ టెంపుల్ డైరెక్టర్లు మేకల యాదగిరి, బొమ్మర బోయిన యాదగిరి ముదిరాజ్ , జ్ఞానేశ్వర్ చారి, సుర్వీలతా, శేఖర్ గౌడ్, కాంటేస్టెడ్ కార్పొరేటర్లు బొమ్మ కంటి దయానంద్ ముదిరాజ్, అబ్బనమోని గోపి యాదవ్, నాయకులు మామిడి సుదర్శన్ రెడ్డి, ఐతరాజు వెంకటేష్, కర్రే వెంకటేష్ కురుమ, జమాల్ పూర్ బాల్ రాజ్, దండు మహేందర్ , హాతిరామ్ నాయక్, మహిళా నాయకురాలు బిందు స్వామి వివేకానంద అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సమ్మేళనానికి బయలుదేరిన జల్‌పల్లి కాంగ్రెస్ శ్రేణులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 04):ఎల్బీ స్టేడియంలో రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు సమ్మేళనానికి జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున తరలి వెళ్లారు. కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళనం, సామాజిక న్యాయ సమరభేరి పేరుతో నిర్వహించిన సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని సభను ఉద్దేశించి మాట్లాడుతున్న సందర్భంగా, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జల్ పల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, మాజీ కౌన్సిలర్ కె లక్ష్మీనారాయణ, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మన్న రవికుమార్, జల్ పల్లి కాంగ్రెస్ నాయకులతో కలిసి భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఐఎన్ టిసి అధ్యక్షులు నవీన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సయ్యద్ నవాజ్, శాంతమ్మ, బాలాజీ, బీరదార్, సంపంగి నరసింహ, బొజ్జ రమేష్, మేరాజ్ పటేల్, మల్లికార్జున, బబ్బు, చాంద్, బండారి పరమేష్, పుప్పాల మాణిక్యం, కృష్ణవేణి, గోవిందమ్మ, చిట్టెమ్మ, సునీత, మమత, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, జల్ పల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# సబితారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నాయకులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 4) : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని మాజీ విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని రామన్నగూడ వార్డు బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు విద్యసాగర్ ఆయన అనుచరులతో కలిసి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రయోజనాల కోసం పుట్టిన ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని, కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ పెద్దోళ్ల సుదర్శన్, వార్డు సభ్యులు మల్లేష్, సీనియర్ నాయకులు, నర్సింలు, యువనాయకులు శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## జంతువుల నుండి సంక్రమించే వ్యాధుల పట్ల జాగ్రత్తలు పాటించాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 04): జంతువుల నుండి మానవులకు సంక్రమించే వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ షాహిన్ షేక్ తెలిపారు. జూలై 6న ప్రపంచ జునోసిస్ దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం కందుకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులతో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కుక్క కాటు వేసిన వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి టీకా వేయించాలని సూచించారు. కుక్క పిల్లలు పెంచుకునే వారు జాగ్రత్తలు తీసుకుంటూ పశువైద్యశాల యందు టీకాలు వేయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.సంధ్యారాణి, ప్రధానోపాధ్యాయులు అంజయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

## సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 04): జూన్ 9న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ పిలుపు నిచ్చారు. శుక్రవారం ఎంపీడీవో సరితకు గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులతో కలిసి సమ్మె నోటీస్ అందించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమ్మెకు 39 జాతీయ కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయని, కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడి అవలింభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ సమ్మెను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రతి కార్మిక సంఘం పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కారోబారల్‌లు బాలరాజ్ గౌడ్, సిద్దు, ముత్యాలు, యాదయ్య, కార్మికులు రాములు, చెన్నమ్మ, రాధ, సత్యమ్మ, సుగుణమ్మ, అంజమ్మ, అలవేలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ




కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 04): కేశంపేట మండలం పోమాల్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం గ్రామానికి చెందిన కుమ్మరి రాంచంద్రయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు శివశంకర్ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని శివశంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు స్రవంతి, కళ్యాణీ, గ్రామస్తులు కుమ్మరి మహేష్, మహేందర్, రాజు యాదవ్, రేణుక, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీ సేన మహిళా కమిటీ ఎన్నిక



కేశంపేట, మేజర్‌న్యూస్ (జులై 04): కేశంపేట మండల బీసీ సేన మహిళా కమిటిని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీసీ సేన జిల్లా కమిటి అధ్యక్షుడు శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా చౌడం శ్రీలత, ప్రధాన కార్యదర్శిగా అనూష, మాధవి, కార్యదర్శులుగా అశ్విని, భవాని, ధనరేఖలతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, ఉపాధ్యాక్షులు వెంకటేష్ ముదిరాజ్, షాద్‌నగర్ మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయితి భవన నిర్మాణానికి శంకుస్థాపన



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై4): జాతీయ ఉపాధిహామి పథకం 20 లక్షల నిధులతో మండంలోని గంగారం నూతన గ్రామ పంచాయితి భవన నిర్మాణానికి శుక్రవారం ఎంపీడీవో శైలజారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఏఈ రామ్ ప్రసాద్‌రెడ్డి, ఉపాధి హామి ఏపివో పరిమళ,పంచాయితి కార్యదర్శి, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడమాసం గోరింటాకు వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్ రెడ్డి



గండిపేట్, మేజర్ న్యూస్ (జూలై 04) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్ షాకోట్ కట్ట మైసమ్మ దేవాలయం లో శుక్రవారం ఆషాడమాసం గోరింటాకు వేడుకలను ఘనంగా నిర్వహించిన కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా మాజీ కార్పొరేటర్ షాపూరం పుష్పలత పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం అని . గోరింటాకు ఉత్సవాల్లోఅతివలందరు అధిక సంఖ్య లో పాల్గొని ఆనందంగా వేడుకలు జరుపుకొన్నారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్ట మైసమ్మ దేవాలయం కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య.. చంద్రా రెడ్డి

## నాగారంలో ఘనంగా దొడ్డి కొమురయ్య వర్ధంతి

**కీసర,మేజర్ న్యూస్, (జూలై 4):**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి అన్నారు.
నాగారం మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు సత్యనారాయణ కాలనీలో శుక్రవారం దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు, కురుమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.
**ఈ సందర్భంగా కౌకుట్ల చంద్రా రెడ్డి మాట్లాడుతూ,**
"దొడ్డి కొమరయ్య తెలంగాణ పోరాట చరిత్రలో చిరస్మరణీయ వ్యక్తి. ఆయన త్యాగాలు, ధైర్యసాహసాలు ఈ తరం యువతకు స్ఫూర్తిగా నిలవాలి. సామాజిక సమానత్వం కోసం పోరాడిన వీరుల జ్ఞాపకాలను తరతరాలకూ చేరవేయాలి," అని అన్నారు.



**మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ,**
"కొమరయ్య వంటి ప్రజా యోధుల సేవలు మరువలేనివి. వీరిని గుర్తు చేసుకునే విధంగా ప్రతి ఏడాది వర్ధంతిని నిర్వహించాలి," అని తెలిపారు.
అంతకుముందు కొమరయ్య చిత్రపటానికి పుష్పార్చన చేసి నివాళులర్పించారు. స్థానిక కురుమ సంఘం సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# వివేకానందుని జీవితం యువతకు ఆదర్శం... మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్ ముదిరాజ్



**శామీర్ పేట,మేజర్ న్యూస్ (జులై 04):**
వివేకానంద స్వామి 123 వ వర్ధంతి సందర్భంగా తూముకుంట పురపాలక సంఘం పరిధిలోని దేవరయంజాల్ లో మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా గోల్డ్ శ్రీనివాస్ మాట్లాడుతూ....
స్వామి వివేకానంద జీవితం యువతకు ఒక మార్గదర్శమని అన్నారు.
ఈ కార్యక్రమంలో జంగారెడ్డి, నరసింహారెడ్డి, హేమంత్, పి ఆర్ సి రెడ్డి, జై శ్రీనివాస్, జైశ్రీరామ్ హనుమాన్ సొసైటీ మెంబర్స్ పాల్గొన్నారు.

# గుప్త నవరాత్రుల్లో భక్తి శోభ

- నాగారంలో శ్రీ వారాహి అమ్మవారి ఆలయంలో మహోత్సవం
- ఈటల రాజేందర్ ప్రత్యేక పూజల్లో పాల్గొనడం విశేషం మహిళామోర్చా, బీజేపీ నేతలతో ఆలయం కిటకిట



అమ్మవారి ఆలయం వద్ద నాగారం మున్సిపల్ బీజేపీ నేతలతో ఎంపీ ఈటల రాజేందర్

**కీసర,మేజర్ న్యూస్ (జూలై 4):**
నాగారం మున్సిపాలిటీ పరిధిలోని నేతాజీ నగర్ కాలనీ సమీపంలో నూతనంగా నిర్మించిన శ్రీ వారాహి అమ్మవారి ఆలయంలో గుప్త నవరాత్రుల సందర్భంగా పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శుక్రవారం జరిగిన ప్రత్యేక పూజలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ మాజీ చైర్మన్ చంద్రా రెడ్డి,మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ సుదర్శన్ రెడ్డిలతో కలిసి పాల్గొని గోమాతకు పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఈటలకు ఆశీర్వచనాలు అందించగా, ఆలయ నిర్వహణ కమిటీ తరఫున ఘనంగా సత్కరించారు. ఎంపీ రాకతో మహిళా భక్తులు ఆనందం వ్యక్తం చేస్తూ ఆయనతో ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రా రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి, మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు నాగరాజు, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, బైరెడ్డి మల్లారెడ్డి, యువ నాయకుడు రాహుల్ రెడ్డి, బీజేపీ రూరల్ అధికార ప్రతినిధి సంపత్ యాదవ్, మాజీ ప్రధాన కార్యదర్శి కందాడి సత్తిరెడ్డి, ఇతర రాష్ట్ర, జిల్లా, మున్సిపాలిటీ స్థాయి నాయకులు పాల్గొన్నారు.
అలాగే మేడ్చల్ రూరల్ జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు లక్ష్మి వేణు, నాగారం మహిళా మోర్చా అధ్యక్షురాలు జ్యోతి పాండే, కృష్ణవేణి తదితర మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారి ఆలయం భక్తులతో సందడిగా మారింది.



వారాహి అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ ఈటెల

# మహోన్నత ప్రజాసేవకు మార్గదర్శి రోశయ్య

- జయంతి వేడుకల్లో డీఆర్వో హరిప్రియ నివాళి
- పొలిటికల్ విలువలకు ఆయన జీవితమే ఉదాహరణ : అధికారులు



**మాజీ సీఎం రోశయ్య కలెక్టరేట్‌లో ఘనంగా నివాళులు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్, (జూలై 4):**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య జయంతిని పురస్కరించుకుని శుక్రవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని ప్రజావాణి సమావేశ మందిరంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా రెవెన్యూఅధికారి జేఎల్బీ హరిప్రియ మాట్లాడుతూ– "రోశయ్య అత్యున్నత ప్రజాసేవా ప్రమాణాలకు నిలబడిన నాయకుడు. ఆయన ప్రామాణికత, సహనశీలత, విధివిహిత పనితీరు ప్రతి అధికారికి ప్రేరణగా నిలుస్తుంది" అని అన్నారు.జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, ఉద్యోగ మిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొని రోశయ్య చిత్రపటానికి పుష్పార్చన చేశారు. అనంతరం పలువురు అధికారులు భావోద్వేగంతో స్పందిస్తూ, ఆయన పాలనలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు నేటికీ ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయని కొనియాడారు.

# ఖర్గే సభకు ఉమ్మడి షామీర్‌పేట్ మండల కాంగ్రెస్ శ్రేణుల భారీ తరలింపు

- గ్రామ, పట్టణ అధ్యక్షుల సమ్మేళనానికి తూంకుంట నుంచి బస్సుల్లో బయలుదేరిన నేతలు, కార్యకర్తలు

**షామిర్ పేట,మేజర్ న్యూస్ (జూలై 4):**
రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా గురువారం హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియంలో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రామ, పట్టణ స్థాయి కాంగ్రెస్ అధ్యక్షుల సమ్మేళన బహిరంగ సభకు ఉమ్మడి షామీర్‌పేట్ మండల పరిధిలోని గ్రామాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే గారు ముఖ్య అతిథిగా హాజరవుతుండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పలు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జీలు పాల్గొంటున్నారు.
సభను విజయవంతం చేసేందుకు తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాష్కీ శంకర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి మధుసూదన్ రెడ్డి, కట్ట మైసమ్మ దేవాలయం చైర్మన్ మేకల మహేందర్ యాదవ్, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో వ్యవస్థితంగా బస్సుల్లో బయలుదేరారు. ఉమ్మడి షామీర్‌పేట్ మండలంలోని తూంకుంట, దేవారయాంజాల్, అల్వాల్, కాకపేట్, కీసర, యాప్రాల్, దమాయిగూడ, కుంట్లూర్ వంటి గ్రామాల నుంచి గ్రామ, వార్డు అధ్యక్షుల నేతృత్వంలో పార్టీ శ్రేణులు సభకు తరలివెళ్లారు. స్టేడియంలో తూంకుంట మండల శ్రేణుల ఉత్సాహం, నినాదాలతో ప్రాంగణం మార్మోగింది.





# సామాజిక న్యాయ సమరభేరికి తరలిన కాంగ్రెస్ శ్రేణులు



హైదరాబాద్ బయలుదేరి వెళ్తున్న కాంగ్రెస్ శ్రేణులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 04):**
సామాజిక న్యాయ సమర భేరి పేరిట హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించే భారీ బహిరంగ సభకు కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఈ బహిరంగ సభకు కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ సభ ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలోపేతం చేసేందుకు, బ్లాక్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, క్రియాశీల కార్యకర్తలతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# పుట్టపహాడ్‌లో అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన యువకులు అరెస్ట్...

**▸▸ శ్రద్ధాంజలి ఫ్లెక్సీ తొలగించారని కోపంతో దాడి.... ▸▸ విగ్రహాలు, దేవాలయాలు, ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి....**

**▸▸ పరిగి డీఎస్పీ శ్రీనివాస్...**

పరిగి. మేజర్ న్యూస్ (జులై 04). కులకచర్ల మండలం పుట్టపాడు గ్రామంలో ప్రధాన రోడ్డుపై ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని మే 21 అర్ధరాత్రి ధ్వంసం చేసిన ఘటనలో నలుగురు యువకులను కులకచర్ల పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. శుక్రవారం పరిగి డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పరిగి డీఎస్పీ శ్రీనివాస్ వివరాలు వెల్లడించారు. పుట్టపహాడ్ గ్రామానికి చెందిన హరివర్ధన్ అనే యువకుడు యాక్సిడెంట్ లో మృతి చెందగా శ్రద్ధాంజలి తెలిపేందుకు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ ను ప్రధాన కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర ఏర్పాటు చేశారని తెలిపారు. నెల గడిచిన ఫ్లెక్సీ తీయలేరని అదే గ్రామానికి ఓ వ్యక్తి ఫ్లెక్సీ తీసి పక్కన పెట్టారు. దీంతో మృతుడి అన్న అయిన బ్రహ్మం తన తమ్ముడి బ్యానర్ తొలగిస్తారా అని కోపం పెంచుకుని మే 21వ తేదీన అదే గ్రామానికి చెందిన తన స్నేహితులు బంటు మహేష్, సూర్య ప్రకాష్ అలియాస్ సత్యనారాయణ, సంద్రాసు రమేష్ ల సహాయంతో బ్రహ్మం అంబేద్కర్ విగ్రహంపై రాయితో దాడి చేశాడనీ పేర్కొన్నారు. బ్రహ్మం విగ్రహంపై రాయితో దాడి చేయగా మిగతా ముగ్గురు స్నేహితులు ఎవరైనా వస్తే చెప్పడానికి లేదా సమాచార అందించడానికి సహాయం చేశారని వివరించారు. ఈ ఘటనలో కేసును చాకచక్యంగా చేధించిన కులకచర్ల ఎస్సై రమేష్ కుమార్, కానిస్టేబులు రమేష్, హోం గార్డు ఆంజనేయులు సిబ్బందిని అభినందించారు. అదేవిధంగా గ్రామాలలో దేవాలయాల దగ్గర, ప్రధాన కూడళ్ల దగ్గర, ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో తప్పకుండా. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా ఇలాంటి ఘటన లేదా ఇతర అసంఘటిత కార్యక్రమాలు చేస్తే తొందరగా గుర్తించడానికి వీలుంటుందన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా నేర నియంత్రణకు మరియు నేరం చేస్తే గుర్తించడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ఎవ్వరైనా అసాంఘిక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పరిగి సిఐ శ్రీనివాస్ రెడ్డి, కులకచర్ల ఎస్సై రమేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం ధ్వంసం కేసు వివరాలు వెల్లడిస్తున్న పరిగి డీఎస్పీ శ్రీనివాస్.

# పోరాట యోధుడికి ఘన నివాళి

**దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్‌లో నివాళులర్పణ**



**దొడ్డి కొమురయ్యకు నివాళులు అర్పిస్తున్న అధికారులు తదితరులు.**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూలై 4):** రైతుల హక్కుల కోసం నిరంతర పోరాటం సాగించిన దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతిని మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి జే.ఎల్.బి. హరిప్రియ జ్యోతి ప్రజ్వలనం చేసి, దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. "సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన కొమురయ్య , రైతుల సమస్యలపై ప్రశాంతంగా కాకుండా ఉద్యమాత్మకంగా స్పందించిన నాయకుడు. ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం" అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి టి. ఝాన్సీరాణి, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి జి. వినోద్ కుమార్, కలెక్టర్ కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎల్. రామ్మోహన్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు చీర సురేష్ కురుమ, సంఘం నాయకులు, శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# హిందువులంతా ఏకతాటిపైకి రావాలి...అందెల

**▸▸ రోహింగ్యాలపై చర్య తీసుకోవాలని సిఐ నాగరాజుకు ఫిర్యాదు... బిజెపి నాయకులు**

**▸▸ రెక్కీ నిర్వహించిన రోహింగాలను శిక్షించాలి**

**▸▸ బిజెపి నియోజకవర్గం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, పలువురు నేతలు**

**బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 04):** రోహింగ్యాలపై తన పోరాటం ఆగదని, నియోజకవర్గ హిందువులంతా ఏకతాటిపైకి రావాలని అందెల శ్రీరాములు పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్ ఇటీవల బాలాపూర్‌లో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాల స్థావరాలను గుర్తించి సాక్షాదారాలతో సహా ప్రభుత్వ అధికారులకు తెలంగాణ ప్రజానీకానికి తెలిపారకాగా పలు సోషల్ మీడియా మాధ్యమాలలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలపై వరుసగా కథనాలు వస్తున్న నేపథ్యంలో కొందరు రోహింగ్యాలు మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి ఇంటి వద్ద రెక్కీ నిర్వహించగా శ్రీరాములు ఇంట్లోని వర్కర్ ప్రశ్నించడానికి వెళ్లగా వెంటనే ఆ యువకుడు తన వాహనాన్ని వదిలిపెట్టి పారిపోయాడు. ఈలోపు రెక్కీ నిర్వహిస్తున్న మరి కొంతమంది రోహింగ్యాలను బిజెపి నేతలు గుర్తించి పోలీసులకు అప్పగించారు. వదిలి వెళ్ళిన వాహనంలో పెట్రోల్ బాటిల్, సుత్తి, కట్టర్స్ రాడు కనిపించగా మీర్ పేట్ సీఐ కి ఫిర్యాదు చేశారు. సదరు రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ భూపాల్ గౌడ్, మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి తో కలిసి శ్రీరాములు సీఐ కి ఫిర్యాదు చేస్తూ రెక్కి నిర్వహించిన రోహింగ్యాలను శిక్షించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... రోహింగ్యాలపై తన పోరాటం ఆగదని నియోజకవర్గ హిందువులంతా ఏకతాటిపైకి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు బడంగ్ పేట్, మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు, నూతన అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, హిందూ సంఘాల కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



రోహింగ్యాలపై వెంటనే చర్య తీసుకోవాలని ఫిర్యాదు చేసిన బిజెపి నేతలు.

# వ్యవసాయ పొలంలో భారీ కొండ చిలువ పట్టివేత



**వ్యవసాయ పొలంలో పట్టుకున్న భారీ కొండచిలువ**

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 04):** కుల్కచర్ల మండల పరిధిలోని చాపల గూడెంలో శావుకు గోవర్ధన్ వ్యవసాయ పొలాల్లో కొండ చిలువ పట్టుకోవడం జరిగిందని స్నేక్ క్యాచర్ ఆజం తెలిపారు. వర్షాకాలంలో బయటకు వచ్చే విష పురుగుల పట్ల రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎక్కడైనా విష పురుగులు కనిపిస్తే 6301567044 ఈ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని వాటిని పట్టుకుని అడవిలో వదిలివేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కూడా గుర్తించి వేతనం చెల్లించాలని ఆయన అన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్‌లో భాగస్వాములు కావాలి

**● జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి ● స్వచ్ఛ సర్వేక్షణ్, వనమహోత్సవం, పారిశుధ్యంలపై సమీక్ష**



**సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో**

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 04): స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ లో ప్రతి ఒక్కరు భాగస్వాములై గ్రామాల స్వచ్ఛలో ముందుండాలని జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి సూచించారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో జడ్పీ సీఈవో, డిపీవో సురేష్ మోహన్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగా సీఈవో మాట్లాడుతూ... అన్ని గ్రామ పంచాయతీలలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా ప్రతి గ్రామ పంచాయతీకి 8 వేల మొక్కలు నాటాలనే లక్ష్యం ఉందని,అనుకున్న లక్ష్యం ప్రకారం ప్రతి గ్రామ పంచాయతీలో ప్రభుత్వ ఖాళీ స్తలాలను గుర్తించి మొక్కలు నాటాలని అన్నారు. పంచాయతీ అవార్డ్సకి సంబంధించి అన్ని శాఖల సమన్వయంతో ఆన్‌లైన్‌లో డేటాను ఈ నెల 31 వరకు నమోదు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డిఎల్‌పీవో లక్ష్మీనారాయణ, ఎంఎస్‌వో సుధారాణి, ఎంపీడీవో సరిత,ఎంపీవో గీత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు తీర్చడంలో ముందుంటాం.....



**మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 4):** ప్రజా సమస్యలు తీర్చడంలో ముందుంటాం అని మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు మణికొండ మున్సిపల్‌లోని నాయకులతో కలిసి సీతారాం దూళిపాళ ఎంప్లాయిస్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల పక్కన గత 6 నెలల క్రితం 11 కెవి విద్యుత్ శక్తి సరఫరా కొరకు స్తంబాలను నాటి కేబుల్ వైర్ వచ్చినాకూడా కనెక్షన్ ఇవ్వకుండా పక్కన వదిలేసారని వాటి వల్ల ప్రమాదం ఏర్పడుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిఆర్ఎస్ నాయకులు కుంబగళ్ల ధన్‌రాజ్, ముఖ్య కార్యదర్శి గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాధ్‌రెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, యాలల కిరణ్, భానుచందర్, మహమ్మద్ ఆరిఫ్, సుమనళిని, షేక్ ఆరిఫ్, మాల్యాద్రి నాయుడు, ప్రవీణ్, సుమన్, బాబురావు, శ్యామలేట్ రేఖ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

విలేకరులు కావలెను

ఈ క్రింది ప్రదేశములలో వార్తలు సేకరించుటకు విలేకరులు కావలెను. వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవవున్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.

కావలసిన సెంటర్లు

మేడ్చల్ మండలం, మేడ్చల్ మున్సిపాలిటీ, గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ

ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన నెంబర్

9652717123, 9948093110

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072

# స్థానిక సంస్థల ఎన్నికలకు సమర శంఖారవంగా..భారీ బహిరంగ సభ

**● ముఖ్య అతిథి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ● తాండూర్ శాసన సభ్యులు మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ తరలిన నేతలు ● యాలాల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం**

యాలాల్ మేజర్ న్యూస్:(జూలై 04)

తెలంగాణ రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి తాండూర్ శాసన సభ్యులు మనోహర్ రెడ్డి ఆదేశానుసారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ భారీ బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా విచేస్తున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే సభకూ చలో.. ఎల్బీ స్టేడీయం అంటూ అగ్గనూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యర్తలకు ఏర్పాటు చేసిన గ్రామ కమిటి అధ్యక్షులు,క్రీయాశీలక కార్యకర్తల సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరు కానున్నారు.ఇందులో భాగంగా అగ్గనూర్ నుంచి సమావేశానికి నాయకులు ఆర్టీసీ బస్సుల్లో రాజధాని బాట పట్టారు.జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ శ్రీధర్,యాలాల్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వీరేశం,అగ్గనూర్ మాజీ సర్పంచ్ భీమప్ప తదితరుల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలి వెల్లారు.అనంతరం యాలాల్ నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి,వికారాబాద్ జిల్లా మాజీ కో –ఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ ఆధ్వరంలో వివిధ గ్రామాల నుండి, యాలాల, విశ్వనాథ్ పూర్ గోరేపల్లి, దేవనాం, దంబ్యాతండా, దేవనాం తాండ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెల్లారు.





# కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్(జులై 04) : పోచారం మున్సిపాలిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎంతటి పోరాటానికైన సిద్దమని కార్మిక సంఘం నూతన అధ్యక్షుడు గాంధారి అశోక్, ప్రధాన కార్యదర్శి వై.చంద్రమౌళిలు అన్నారు. పోచారం మున్సిపాలిటీ కార్మికుల మహాసభ పోచారంలో సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు చింతల యాదయ్య, మండల కార్యదర్శి ఎన్. సబితల ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఈ మేరకు మున్సిపాలిటీ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షుడుగా చింతల యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్.సబితలు, అధ్యక్షుడుగా గాంధారి అశోక్, ప్రధాన కార్యదర్శిగా వై.చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా సదానంద్, ఎల్లమ్మ, చంద్రశేఖర్, సహాయ కార్యదర్శిలుగా జి.మల్లేష్, ప్రవీణ్, సుజాత, కోశాధికారిగా వినోద్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు నూతన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిలు మాట్లాడుతూ విలీనమైన గ్రామ పంచాయితీ కార్మీకులకు మున్సిపాలిటీ వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. అంతకు ముందు గౌరవ అధ్యక్షుడు చింతల యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సబితలు మాట్లాడుతూ నూతన ఎన్నికైన కార్యవర్గం సభ్యులు కార్మికుల హక్కుల కోసం పోరాడాలని సూచించారు. సమిష్టిగా పోరాడినప్పుడే సమస్యల పరిష్కారం సాధ్యమైతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు గాంధారి అశోక్



ప్రధాన కార్యదర్శి వై.చంద్రమౌళి

# జై బాపు.. జై భీమ్..జై సంవిధాన్ సభకు కీసర నుంచి భారీగా కాంగ్రెస్ శ్రేణులు

## ఖర్గే ప్రసంగం శ్రేణుల్లో ఉత్తేజం నింపింది

**కీసర,మేజర్ న్యూస్ (జూలై 4):** హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో శుక్రవారం జరిగిన జై బాపు – జై భీమ్ – జై సంవిధాన్ సభకు కీసర ఉమ్మడి మండలంలోని నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీలు, కీసర మండలాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. ఉమ్మడి మండల కాంగ్రెస్ నాయకులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, ముప్పా రామారావు, కోలా కృష్ణా యాదవ్ ల ఆధ్వర్యంలో బస్సులు,ఇతర వాహనాలలో కార్యకర్తలు సభ ప్రాంగణానికి చేరుకున్నారు. సభలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే మాట్లాడుతూ, "పాకిస్థాన్‌తో యుద్ధానికి మద్దతిచ్చాం.. మోదీ ఆపేశారు. మణి పూర్ మంటల్లో ఉంది, కానీ ప్రధాని విదేశీ పర్యటనలతో విహరిస్తున్నారు" అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చుతోందని, ఉచిత బస్సు ప్రయాణం, రైతు ఖాతాల్లో రూ.8,200 భరోసా, కుల గణన మొదలైన పథకాలను అమలు చేస్తోందని ఖర్గే తెలిపారు.ఈ సభ ద్వారా కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొన్నదని నేతలు పేర్కొన్నారు.





# దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి



**కొడంగల్, మేజర్‌న్యూస్ (జూలై 4):**
తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని కురువ సంఘం జిల్లా కార్యదర్శి కురువ నాగప్ప అన్నారు. శుక్రవారం కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రైతాంగ హక్కుల కోసం పోరాడి, అమరుడైన కొమురయ్య స్ఫూర్తి తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రమేశ్‌బాబు, శ్రీనివాస్, దస్తప్ప, మధు, మహేందర్, అనిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వెన్న ఈశ్వరప్ప...

పరిగి. మేజర్ న్యూస్ (జులై 04). భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మరియు బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యులు, రాజ్యసభ సభ్యులు కే.లక్ష్మణ్ జన్మదినం పురస్కరించుకుని శుక్రవారం బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబీసీ మోర్చా నాయకులు వెన్న ఈశ్వరప్ప ఆయన నివాసానికి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# శిశుమందిర్ పాఠశాల రేకుల షెడ్ నిర్మాణం కోసం పూర్వ విద్యార్థులు రూ.లక్ష విరాళం



పరిగి. మేజర్ న్యూస్ (జులై 04). పరిగి పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పూర్వ విద్యార్థులు 2001-2002బ్యాచ్ కు సంబంధించిన పూర్వ విద్యార్థులు అందరు పాఠశాల అవసరంనిమిత్తం గుర్తించి రేకుల షెడ్‌నిర్మాణం కోసం రూ.లక్ష ఐదు వేల నూట పదహారు (105116) విరాళాన్ని చెక్కు ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ....ఈ షెడ్డు నిర్మాణా మల్టీపర్పస్ వినియోగం కోసం నిర్మించబడుతుందని తెలిపారు. ప్రార్థన హాలు, తరగతులకు, ఆక్టివిటిస్, సమావేశాల నిమిత్తం వినియోగిస్తామన్నారు. 2001-2002 బ్యాచ్ సమయ స్ఫూర్తి తో విరాళన్ని ప్రకటించడం ఆనందదాయకమని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి వెంకటేశం, నాయకులు మారుతికిరణ్ బునేటి,భీంసేన్ రావు, బ్రహ్మయ్య, వెంకటరాములు, ప్రశాంత్, పూర్వ విద్యార్థులు విరేశం, జోషి శ్రీకాంత్, నవీన్ కుమార్, శివకుమార్, గోవర్ధన్,శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# స్వామి వివేకానందుడి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు ఏనుగు సుదర్శన్ రెడ్డి**

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జులై, 04):** స్వామి వివేకానందుడి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మేడ్చల్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం అవుశాపూర్ గ్రామంలో స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా ఆయన వివేకానంద విగ్రహానికి స్థానిక నాయకులు, యువతతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు వివేకానందుడని, స్వామి వివేకానందుడి బోధనలు నేటి యువతరానికి ఎంతో అవసరమన్నారు. యువత వల్లనే దేశం శక్తివంతమైన దేశంగా ఎదిగిందని, స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు సత్యనారాయణ, లక్ష్మణ్ యాదవ్, దర్శన్, సదానంద రెడ్డి, ఏనుగు మచ్చేందర్ రెడ్డి, చీమల భాను యాదవ్, పెద్దోళ్ల సాయిలు, మహేష్, కృష్ణ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, బాలు యాదవ్, రమేష్ నాయుడు, గుండె నరేష్, శ్రీనివాస్, ముత్యాలు, వెంకటేష్ గౌడ్, గ్రామ పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య



శంకర్పల్లి మేజర్ న్యూస్ (జూలై 4) తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని శంకర్పల్లి మండల కురుమ సంఘం అధ్యక్షులు, చేవెళ్ల నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య అన్నారు. శుక్రవారం రోజున దొడ్డి కొమురయ్య 79 వ వర్ధంతి సందర్భంగా మండలంలోని మోకిలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కోసం అమరుడైన గొప్ప నాయకుడు, బడుగు బలహీన వర్గాల విముక్తి కోసం పోరాడిన అమరుడు దొడ్డి కొమురయ్య అని ఆయన తెలిపారు. కురుమలు ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడిచి, కురుమల ఐక్యత సాధించుకోవాలని ఆయన తెలిపారు. తెలంగాణ తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ట్యాంకుబండు పై ప్రతిష్టించాలని ఆయన అన్నారు. కురుమల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

శంకర్పల్లి పట్టణంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి స్థలాన్ని కేటాయించాలి

శంకర్పల్లి పట్టణ కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి స్థలాన్ని కేటాయించాలని శంకరపల్లి పట్టణ కురుమ సంఘం నాయకులు మున్సిపల్ కమిషనర్ యోగేష్ ను కలిసి వినతిపత్రం అందించారు. శుక్రవారం రోజున తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా స్థానిక చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అమరుడైన దొడ్డి కొమరయ్య విగ్రహానికి శంకర్పల్లి చౌరస్తాలో స్థలాన్ని కేటాయించాలని వారు కోరారు. దొడ్డి కొమరయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు రాజమౌళి, నాయకులు వెంకటయ్య, మురళి, బిర్ల సురేష్, శ్రీనివాస్, సత్తయ్య, సుధాకర్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమరభేరి సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు




మాడ్గుల, మేజర్న్యూస్ (జూలై 04): హైద్రాబాద్ ఎల్బి స్టేడియంలో శుక్రవారం ఆలిండియా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మల్లికార్జున్ఖర్గే ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ సామాజిక సమరభేరి సభకు మాడ్గుల మండలం నుండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు మండల కేంద్రానికి చేరుకొని కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలకి అనుకూలంగా నినాదాలు చేస్తూ ప్రత్యేకంగా సమకూర్చిన బస్సులో హైద్రాబాద్ ఎల్బి స్టేడియంకు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణుల వాహనానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. హైద్రాబాద్ సభకు తరలినవారిలో మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, కలకొండ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ కిసాన్సెల్ మండల అధ్యక్షులు గౌరె రవీందర్రెడ్డి, కాంగ్రెస్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు సయ్యద్ మీర్, మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె ) రాములు, మార్కెట్కమిటి డైరెక్టర్ పల్లె జంగయ్యగౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు



పల్లేటి యాదయ్య, కూకుట్ల జంగయ్య, కల్లు తిరుపతిరెడ్డి, పులికంటి మైసయ్య, బావండ్లపల్లి నర్సింహ్మా, మల్లేష్, ఎర్కలి పాలకూర్ల శ్రీనివాస్గౌడ్, శివగౌడ్ తదితరులు తరలివెళ్ళగా సభకు నేరుగా హైద్రాబాద్ చేరుకున్నవారిలో మాడ్గుల మండల మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నేనావత్ బాలునాయక్, జఠావత్ లాలునాయక్, హరిలాల్నాయక్, కాట్రావత్ సురేష్నాయక్ తదితరులు ఉన్నారు.

# దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

– బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్రెడ్డి



చేవెళ్ల, మేజర్న్యూస్ (జూలై 4) : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలని మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు అత్తెల్లి అనంత్రెడ్డి అన్నారు. దొండి కొమురయ్య 79వ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, విముక్తి కోసం దోపిడి పాలన అంతం కోసం, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం తెలంగాణ పీడిత బడుగు బలహీన వర్గాల నిజాం ప్రభుత్వంపై పోరాటం చేసినటువంటి దొడ్డి కొమురయ్యను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని



ఆయన ఆశయ సాధన కోసం కలిసికట్టుగా పనిచేయాలన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహానికి నివాళి

దేశ ప్రతిష్టను విశ్వవ్యాపితం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద అని బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్రెడ్డి, యువనాయకులు డాక్టర్ మల్గారి వైభవ్రెడ్డి అన్నారు. స్వామి వివేకానంద వర్ధంతి సందర్భంగా చేవెళ్ల పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రధాతగా నిలిచారని, సనాతన ధర్మం గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానీయులని కొనియాడారు. తన ప్రసంగాలతో యువతకు దిశానిర్ధేశం చేశారన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్, పెద్దోళ్ల దయాకర్, పల్గుట్ట బాలయ్య, శర్వలింగం, బురాన్ విఠలయ్య, మహేశ్వర్రెడ్డి, చంద్రశేఖర్రెడ్డి, జైసింహరెడ్డి, మల్లేష్, చాకలి శ్రీనివాస్, బీరప్ప, కృష్ణమోహన్, చీర శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# నేడు విద్యుత్కు అంతరాయం



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 04):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో 33 కెవి అల్మాస్ గూడ, ఆర్ జి కె, తిరుమల నగర్ ఫీడర్ల పరిధిలోనున్న 11 కెవి 11 గంటల నుండి 11:30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏ ఈ ఆపరేషన్ లెనిన్ నగర్ ఎన్.రవికుమార్ తెలిపారు. 11 కెవి ఫీడర్ పరిధిలో ఉన్న ప్రాంతాలు విశాఖ నగర్, ఏ ఆర్ సి ఆర్ కాలనీ, ఆర్బీఆర్ కాలనీ, మారుతి నగర్, రాజీవ్ గృహకల్ప, జయశంకర్ కాలనీ, వసంత విహార్, హనుమాన్ నగర్, శ్రీ సాయి హోమ్స్, స్నేహ హిల్స్ కాలనీ, సప్తగిరి కాలనీ, శ్రీ మారుతీ నగర్ కాలనీలలో విద్యుత్ కు అంతరాయం ఉంటుందన్నారు. అదేవిధంగా తిరుమలానగర్, సీఎంఆర్ 11 కెవి ఫీడర్ ల్లో రామిడి హిల్స్, సి కె వై ఆర్ కాలనీ, ఆర్ ఎన్ ఆర్ కాలనీ, ఎన్ వై ఆర్ కాలనీ, వినాయక హిల్స్ ఫెస్ వన్, టు, త్రీ, తిరుమల నగర్ లతోపాటు సీఎంఆర్ కాలనీ సి వై ఆర్ కాలనీ, ఎస్ ఎస్ రెడ్డి కాలనీ, వైయస్సార్ నగర్, ఆర్ జె కె నగర్, శ్రీ మారుతిజి నగర్, చంద్ర విహార్ లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని ఎన్ రవికుమార్ కోరారు.

## మృతుని కుటుంబానికి విద్యుత్ ఉద్యోగులు, సిబ్బంది రూ. 2 లక్షల ఆర్థిక సహాయం అందజేత



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జూలై 04) పట్టణానికి చెందిన నారమోని మల్లేష్ యాదవ్ ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం, చెరుకూరు గేటు సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు మృతుడు విద్యుత్తు కాంట్రాక్ట్ కార్మికుడిగా విధులు నిర్వహించేవాడు ,కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న విద్యుత్ శాఖ ఉద్యోగులు, ఇంజనీర్లు, కాంట్రాక్ట్ కార్మికులు, శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు, ప్రమాదంలో మృతి చెందిన తోటి కార్మికుడి కుటుంబానికి విద్యుత్ ఉద్యోగులు చేయూత అందించారు. వారందరూ తోచినంత సహాయం చేసి రూ .2 లక్షల 5 వేల ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు, సహాయం అందజేసిన ఉద్యోగులు, ఇంజనీర్లు ,కాంట్రాక్టు కార్మికులు ఏడి బాలకృష్ణ, ఏఈ కడ్తల్ నరేందర్, ఆమనగల్లు ఏఈ శంకర్ నాయక్, విద్యుత్ కార్మికులు నరేందర్ రెడ్డి, లక్ష్మణ్, అశోక్, రాజశేఖర్, భానుప్రకాష్, మల్లేష్, శ్రీనివాసులు, మహేష్, మణికంఠ, మౌజం, అజీమ్, పురుషోత్తం, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇర్విన్లో వృద్ధుడి అనుమానస్పద మృతి– కేసు నమోదు



మాడ్గుల, మేజర్న్యూస్ (జూలై 04): మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామంలో కడారి నారయ్య (70) అనే వృద్ధుడు అనుమానస్పదంగా మృతిచెందినట్లు మాడ్గుల పోలీస్సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ తెలిపారు. ఈమేరకు మృతుడి భార్య కడారి కృష్ణమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బిఎన్ఎస్ 174 సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. ఘటన గురించి సి.ఐ తెలిపిన వివరాల ప్రకారం కడారి నారయ్య, కృష్ణమ్మ దంపతులకు ఒక కుమారుడు, కుమార్తె సంతానం కాగా మృతుడి భార్య కృష్ణమ్మ గత 20 రోజుల కిందట కుమార్తె ఇంటికి వె ళ్ళగా ఈనెల 3న గ్రామస్థులు ఫోన్చేసి తన భర్త నారయ్య ఇంట్లో మృతిచెంది వున్నట్లు తె లుపడంతో ఆమె ఇంటికి వచ్చి చూడగా మృతుడి ఒంటిపై ఎలాంటి గాయాలు లేవని గమనించి, నారయ్య మృతిపట్ల అనుమానం వ్యక్తం చేస్తూ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ వెల్లడించారు. ఈమేరకు నారయ్య మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి పోస్టమార్టం తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబీకులకు అప్పగించినట్లు సి.ఐ తెలిపారు.

# ఎల్బీ స్టేడియంలో జరిగే సభకు బయలుదేరిన దోమ మండల నాయకులు



కాంగ్రెస్ పార్టీ సభకు బయలుదేరుతున్న దోమ మండల కాంగ్రెస్ నాయకులు



కాంగ్రెస్ పార్టీ సభకు బయలుదేరుతున్న దోమ మండల కాంగ్రెస్ నాయకులు

**దోమ, మేజర్‌న్యూస్ (జులై 04)**: హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులసభకి దోమ మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి సమావేశానికి దోమ కాంగ్రెస్ పార్టీ నాయకులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ్ కుమార్ రెడ్డి, సొసైటీ చైర్మన్ యాదవ రెడ్డి, పరిగి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి,శాంత్ కుమార్, డీసీసీ ఉపాధ్యక్షులు రాములు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులురాఘవేందర్ రెడ్డి, బంగ్లా యాదయ్య గౌడ్, కృష్ణారెడ్డి,మొగులయ్య గౌడ్, నరసింహచారి, నీరటి శేఖర్, అంతిరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి రమేష్ గౌడ్,బల్ రెడ్డి,వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు,మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మప్ప సేవలు మరవలేనివి

## జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ షేరి రాజేష్ రెడ్డి



వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 04) ప్రభుత్వ ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని, గ్రేడ్ 3 గ్రంథాలయ అధికారి లక్ష్మప్ప సేవలు మరువలేనివని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో గ్రేడ్ 3 గ్రంథాలయ అధికారి లక్ష్మప్ప ఉద్యోగ పదవీ విరమణ కార్యక్రమాన్ని గ్రంథాలయ సంస్థ సెక్రటరీ సురేష్ బాబు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ... 2012 నుంచి లక్ష్మప్ప లైబ్రరీలో సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. ఉత్తమ గ్రంథపాలకుడిగా, ఉత్తమ గ్రంథాలయ ఉద్యోగిగా, రాష్ట్రస్థాయిలో అవార్డులు అందుకున్న వ్యక్తి లక్ష్మప్ప అని అన్నారు. లైబ్రరీకి వచ్చే ప్రతి ఒక్కరికి లక్ష్మప్ప అంటే తెలియని వారు ఉండరని,ఏదైనా చెప్తే వెంటనే స్పందించే స్వభావం కలిగిన వ్యక్తి అని తెలిపారు.ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించడం ఆయన గొప్పతనం అన్నారు.పదవి విరమణ అనంతరం లక్ష్మప్ప కు ఆయన సతీమణికి పూలమాలలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది,పాఠకులు,లక్ష్మప్ప కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయ సమరభేరి

## సభకు తరలిన ఘట్‌కేసర్ కాంగ్రెస్ శ్రేణులు



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జులై, 04):** హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో శుక్రవారం జై బాపూ-జై భీమ్-జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సామాజిక న్యాయ సమరభేరి సభకు ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ ఆదేశాలు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ బీ బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ సూచనల మేరకు మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మామిండ్ల ముత్యాలు యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. సభకు తరలి వెళ్లిన వారిలో మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్, నాయకులు కొంతం అంజిరెడ్డి, కందుల కుమార్, బొక్క ప్రభాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



లబ్దిదారులతో మాట్లాడుతున్నజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ మేజర్‌న్యూస్ (జులై 04): మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల పనులను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లబ్ధిదారులకు సూచించారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని వార్డ్ నెంబర్ 18 లో గల ఇందిరమ్మ, బుడగ జంగం కాలనీలో మంజూరైన 13 ఇండ్లకు సంబంధించి పనులను జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి లతో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందజేసిన వారి వివరాలను మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహమ్మద్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరూ ఇండ్ల నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పర్యటనలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కలెక్టర్ ను అడుగగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల మంజూరు అవుతుందని కలెక్టర్ తెలిపారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం
- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి



**పూడూర్ మేజర్ న్యూస్ (జూలై 04)**: అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.శుక్రవారం మండల పరిధిలోని చెన్గోముల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. అనంతరం ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి,ముగ్గు పోశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్లతో గ్రామాల రూపు రేఖలు మారనున్నట్లు తెలిపారు.పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన నిలబడుతుందని తెలిపారు. అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పరశురాం యువ నాయకులు యాదగిరి గౌడ్, సుధాకర్ గౌడ్, నవీన్ కుమార్, రమేష్ గౌడ్,గౌరీ శంకర్, వెంకటేష్, శేఖర్, నర్సింలు, బందయ్య, అనంతయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం కే.రోశయ్య జయంతి వేడుకలు



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 04)**: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు, కర్ణాటక మాజీ గవర్నర్‌గా వ్యవహరించిన కొణిజేటి రోశయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వికారాబాద్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా యువజన క్రీడల అధికారి ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి వేడుకలను నిర్వహించారు. రోశయ్య మాజీ ముఖ్య మంత్రి గారి చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థ లు) పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన క్రీడల అధికారి మహమ్మద్ సత్తార్, విద్యా శాఖ అధికారి రేణుకదేవి, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు

- కాంగ్రెస్ మున్సిపాలిటీ అధ్యక్షులు జండగూడెం సుదర్శన్‌గౌడ్, మండలాధ్యక్షులు గొంగళ్ల హరినాథ్ రెడ్డి
- మల్లికార్జున ఖర్గే బహిరంగసభ ఎల్బీ స్టేడియానికి తరలివెళ్ళిన కాంగ్రెస్ నాయకులు



కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూలై 04): కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షే మపథకాలు అందుతున్నట్లు కొత్తూర్ మున్సిపాలిటి కాంగ్రెస్ అధ్యక్షులు జండాగూడెం సుదర్శన్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొంగళ్ల హరినాథ్‌రెడ్డిలు అన్నారు. హైద్రాబాద్ ఎల్‌బి స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బహిరంగసభకు కొత్తూరు మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు జైభీం,జైబాపు,జైసంవిధాన్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలివెళ్ళారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మున్సిపాలిటీ,మండల అధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ అభివృద్ధి పథకాలు అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మామిడి సిద్ధార్థరెడ్డి, ఎల్లారం శేఖర్‌రెడ్డి, ఎమ్మె సత్తయ్య, మాజీ సర్పంచ్ జగన్, మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా, కుమ్మరి రమేష్, నాయకులు కమ్మరి జనార్దన్ చారి, చిలకమర్రి నర్సింహ్మా, ఎర్రోళ్ల జగన్, చింత సాయి తేజశ్వర్, సిద్దు గౌడ్, మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్, బబ్లూ, శ్రీకాంత్, కృష్ణ, విశాల్, నర్సింహ్మాగౌడ్, రవి, హసేన్ విక్రమ్, పిట్టల భీమయ్య, శంకర్, రాజేందర్, శివ తదితరులున్నారు.

# మల్లికారార్జున్ ఖర్గే సభకు మద్దతుగా తరలిన యూత్ కాంగ్రెస్ శ్రేణులు




మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 04): హైద్రాబాద్ ఎల్‌బి స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన ఆలిండియా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మల్లికార్జున్‌ఖర్గే బహిరంగసభకు కల్వకుర్తి అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్ ఆధ్వర్యంలో నియోజకవ ర్గంలోని వివిధ మండలాల నుండి యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివెళ్ళారు. ఈ సందర్భంగా వివిధ మండలాల నుండి చేరుకున్న యూత్ కాంగ్రెస్ మండల, గ్రామకమిటిల అధ్యక్షులు, కమిటి కార్యవర్గం, నాయకులు రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ, మల్లికార్జున్‌ఖర్గే, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలకు అనుకూలంగా నినాదాలు చేస్తూ ప్రత్యేకంగా సమకూర్చుకున్న వాహనాలలో హైద్రాబాద్ బహిరంగసభకు తరలివెళ్ళారు. తరలినవారిలో వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ మండల, గ్రామకమిటిల అధ్యక్షులు, కమిటి కార్యవర్గం, నాయకులు ఉన్నారు.

# కొత్తూర్ మున్సిపాలిటిలో కార్డన్ సెర్చ్

- 10 కిలోల గుట్కా, 84 గంజాయి చాక్లెట్ ప్యాకెట్లు, సరైన పత్రాలు లేని 31 వాహనాల సీజ్
- కార్డన్ సెర్చ్‌లో పాల్గొన్న శంషాబాద్ డిసిపి, డిసిపి, ఏసిపి, 10మంది సి.ఐలు, 20 మంది ఎస్.ఐలు, 100 మంది పోలీసులు





కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూలై 04): కొత్తూర్ మున్సిపాలిటిలో శుక్రవారం సాయంత్రం శంషాబాద్ డిసిపి రాజేష్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటి పరిధిలోని ప్రతి ఇంటిలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి రాజేశ్వర్ మాట్లాడుతూ గ్రామాలలో శాంతి భద్రతల కోసం జిల్లా ఎస్.పి రోహిణి ప్రియదర్శిని ఆదేశాల మేరకు కార్డన్ సెర్చ్ నిర్వహించామని తెలిపారు. కార్డన్ సెర్చ్ లో పోలీసులు తనిఖీలు చేస్తుండగా సుమారు 10 కిలోల గుట్కా ప్యాకెట్లు, 84 గంజాయి చాక్లెట్ ప్యాకెట్‌లతో పాటు సరైన పత్రాలు లేని 31 వాహనాలను గుర్తించి సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి పూర్ణచంద్రరావు, ఏసీపి శ్రీకాంత్‌గౌడ్ లతో పాటు 10 సి.ఐలు, 20 మంది ఎస్ఐలు, 100 మంది పోలీసులు పాల్గొన్నారు.



సిల్క్, కాటన్, లెనిన్ వస్త్రాల్లో వందశాతం నాణ్యతకు వేదికగా ఇండియన్ సిల్క్ గ్యాలరీ నిలుస్తుందని మంత్రి సీతక్క అన్నారు. శ్రీనగర్ కాలనీలోని సత్యసాయి నిగమాగమంలో ఈనెల 5నుండి ఏర్పాటు చేస్తున్న సిల్క్ ఎగ్జిబిషన్కు సంబందించిన బ్రోచర్ ని ఆమె ఆవిష్కరించారు. బోనాలు, వరలక్ష్మీ వ్రతాలకు ప్రత్యేక వస్త్రాలను ఏర్పాటు చేశామని నిర్వాహకులు వినయ్ కుమార్. శ్రీనివాసరావు తెలిపారు. అంతేకాకుండా దేశంలో ప్రముఖ రాష్ట్రాలకు చెందిన చెందేరి, కోల కబ్రోటా, ఉప్పాడ, జమ్దాని, కాంత, బెనారస్, గద్వాల్, గుజరాత్, టసర్, పోచంపల్లి, ఇక్కత్, కాశ్మీరితో పాటు పలు ప్యాన్సీ డిజైనరీ, వస్త్రా మ్జిల్డ్ ఆభరణాలు వినియోగదారులకు అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ ఈనెల 13వరకూ ఉదయం 9 నుండి రాత్రి 10 వరకూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. సోమాజిగూడ/మేజర్ న్యూస్:

## జీహెచ్ఎంసీ ఆదాయానికి గండి కొడుతున్న

# టౌన్ ప్లానింగ్ అధికారులు



ఎల్బీనగర్ నుండి నాగోలు వెళ్లే రహదారిలో నిర్మిస్తున్న షెడ్డు

### అక్రమ భారీ నిర్మాణాలపై చర్యలు ఏవీ?



సరూర్ నగర్,మేజర్ న్యూస్ : జీహెచ్ఎంసీ సరూర్ నగర్ సర్కిల్ -5 టౌన్ ప్లానింగ్ విభాగం పూర్తిగా అక్రమాలతో నిండిపోయి అవినీతి కంపు కొడుతోంది. అక్రమ కట్టడాలను అరికట్టాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగంలో ఏసీపీ లేరనే నెపంతో, అక్రమ నిర్మాణదారుల వద్ద నుంచి అడ్డదారుల్లో అందినకాడికి దండుకుంటున్నట్లు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఫిర్యాదులు,ఆరోపణలను లెక్కచేయకుండా ప్రభుత్వ ఆదాయానికి పెద్ద మొత్తంలో గండి కొడుతూ, రెండు చేతులా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న ఏసీపీ కింది స్థాయి అధికారుల పై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గడ్డిన్నారం డివిజన్ పరిధిలోని కమల నగర్ కాలనీ లోని ,వీవీ నగర్ కు వెళ్ళే మార్గంలో సైట్ లో 'టీఎస్ బీ పాస్' చట్టానికి విరుద్ధంగా అదనపు అంతస్తులతో భారీ కట్టడం నిర్మిస్తున్నప్పటికీ ఈ భవనంపై టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. నిబంధనలను తుంగలో తొక్కి దర్జాగా నిర్మిస్తున్న అక్రమ భవనాన్ని కూల్చివేయడానికి జంకుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, చైతన్యపురి డివిజన్ హనుమాన్ నగర్,గడ్డి అన్నారం,




రాజ్యసభ సభ్యులు, బీజేపీ ఓబీసీ జాతీయ అధ్యక్షులు డా.లక్ష్మణ్ పుట్టిన రోజు పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ బీజేపీ నాయకులు చీకోటి ప్రవీణ్. అనంతరం లక్ష్మణ్ తో సమావేశం అయ్యారు. మేజర్ న్యూస్/జూబ్లీహిల్స్

